జాబ్‌మేళాలో 10 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

స్థానిక ఉపాధి కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళాలో 10 మంది ఎంపిక అయ్యారని నిర్వాహకులు తెలిపారు. ఇందులో డెక్కన్ ఫైన్ కెమికల్స్ -6 , కోజెంట్ -3 , మెక్వాన్ -1 వెరసి మొత్తం 10 మంది ఎంపిక అయ్యారని వివరించారు. ఎంపికైన వారికి కంపెనీ ప్రతినిధులు ఉపాధి కార్యాలయంలో నియామక పత్రాలు అందించారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో ప్రతి వారం రామచంద్రపురంలోని ఉపాధి కార్యాలయంలో పలు కంపెనీలు జాబ్ మేళా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. నియోజవర్గంలో నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు రాష్ట్రంలోని పలు కంపెనీలతో ఒప్పందం చేసుకొని దశలవారీగా జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారు. ఎంపికైన అభ్యర్థులు వాసంశెట్టి ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

శిథిలావస్థకు వాటర్ ట్యాంక్

- పొంచి ఉన్న ముప్పు
- పరిసరాలలో అపరిశుభ్రత
- తాగునీరు సరఫరా అయ్యే చెక్ వాల్ వద్ద మురుగు నీటి నిల్వలు

ప్రజాశక్తి - పి.గన్నవరం

మానేపల్లి బాలికల వసతి గృహం సమీపంలో మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ ఏళ్ల కాలంగా శిథిలావస్థకు చేరింది. ఈ క్రమేనా పగిలి ఇనుప ఊచలు బయటకు తేలి బెంబేలెత్తిస్తుంది. గత ఐదు సంవత్సరాలలో వాటి ఆధునికీకరణ ప్రభుత్వానికి పట్టకుండా పోయింది. బాలికల వసతి గృహాన్ని ఆనుకొని ఉన్న ఈ ట్యాంక్ పిల్లర్స్ స్థంభాలు ట్యాంక్ కింద భాగం శ్లాబ్ పెచ్చులు ఊడి శిథిలస్థితికి చేరడంతో ఏ సమయంలో ప్రమాదం తెచ్చిపెడుతుందోనని అనుక్షణం అక్కడ ప్రజలు కలవర పడుతున్నారు.

స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం

వాటర్ ట్యాంక్ తాగునీరు లీకేజీ, స్లాబ్ పెచ్చులు మరమ్మతులపై ప్రపోజల్ పెడతాం. పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటాం. అలాగే తాగునీరు కలుషితంపై తక్షణమే దృష్టి సారించి స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేస్తాం.

- జె.కల్యాణ్ చక్రవర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ, పి.గన్నవరం మండలం

పెచ్చులు ఊడి ఇనుప ఊచలు బయటకు వస్తున్న ఓవర్ హెడ్ ట్యాంక్

మురుగునీటిలో నివాస ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేసే చెక్ వాల్

మురుగు నిలయాలుగా చెక్ వాల్

గ్రామంలో తాగునీరు సరఫరా చేసే ట్యాంక్ కింద భాగంలో చెక్ వాల్ మురుగునీరు నిల్వ ఉండటంతో తాగునీరు కలుషితమై ఏ రోగాలు వస్తాయోనని ఆప్రాంతం ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ట్యాంక్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండి తాగునీరు కలుషితమైయ్యే ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్యాంక్ నుంచి తాగునీరు లీకేజీ అవుతుందని దీని ఆధునీకరణపై దృష్టి సారించాలని స్థానికులు విన్నవిస్తున్నారు.

వాటర్ ట్యాంక్ వద్ద పరిశుభ్రతపై తక్షణ చర్యలు

వాటర్ ట్యాంక్ చెక్ వాల్ వద్ద మురుగునీరు తొలగించేందుకు చర్యలు చేపడతాం. పరిసరాలు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. వాటర్‌ట్యాంక్ మరమ్మతులుపై ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకెళతాం.

-డి.కృష్ణాజీ, పంచాయతీ కార్యదర్శి, మానేపల్లి గ్రామం

ప్రధాన మార్పులపై దృష్టి సారించాలి

జిల్లా రిసోర్స్ పర్సన్ల శిక్షణలో డిఇఒ

ప్రజాశక్తి - అమలాపురం

ప్రస్తుత నూతన విద్యా సంవత్సరంలో అమలు కాబోతున్న ప్రధాన మార్పులపై దష్టి సాధిం చాలని జిల్లా డిఇఒ షేక్ షలీం భాష ఉపాధ్యా యులకు సూచించారు. మంగళవారం సెకండరీ స్థాయి ఉపాధ్యా యులకు జిల్లా రిసోర్స్ పర్సన్స్ శిక్షణా కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాల నందు ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యా శాఖ, సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో సెకండరీ స్థాయి ఉపా ధ్యాయులకు శిక్షణ ఇచ్చేందుకు నియమి తులైన జిల్లా రిసోర్స్ పర్సన్స్ కు మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సమగ్ర శిక్ష అదనపు కోఆర్డినేటర్ జి.మమ్మీ ప్రారంభించార న్నారు శిక్షణలో నూతన విద్యా సంవత్సరంలో అమలు కాబోతున్న ప్రధాన మా ర్పులపై దష్టి సారించాలని ఆయన స్పష్టం చేశారు. విద్యా ర్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఆన్సర్ బుక్స్, పరీక్షా విధానంలో చోటుచేసుకున్న మార్పు లు, తరగతి గది బోధనలో వినియోగిం చాల్సిన టీచ్ టూల్స్, అబ్జర్వేషన్ పద్ధతులు, నూతన అకడమిక్ క్యాలెండర్ తదితర అంశాలపై శిక్షణ విశ్లేషణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. డిఇఒ కోర్సు సంచాలకులుగా వ్యవహరిస్తారన్నారు. కార్యక్రమాన్ని ఇన్‌చార్జ్‌గా బి.హనుమం తరావు కోర్స్ కోఆర్డినేట ర్‌గా జిల్లా సైన్స్ అధికారి జివిఎస్.సుబ్రహ్మణ్యం, జిల్లా ఉప విద్యాశాఖ అధికారి గుబ్బల సూర్యప్రకాశం పర్యవేక్షిస్తారన్నారు. సమగ్ర శిక్ష అదనపు కోఆర్డినేటర్ జి మమ్మీ మాట్లాడుతూ మధ్యాహ్న సమయంలో తరగతి గదుల్లో శిక్షణా ప్రాసెస్‌ను ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సలీం బాషా నూతన విద్యా సంవత్సరానికి సంబంధించిన మార్పులపై ప్రత్యేక తరగతిని నిర్వహించారన్నారు ఈ శిక్షణలో ఉపాధ్యాయులు నూతన విద్యా విధానాలపై స్పష్టత పొంద డంతో పాటు విద్యార్థుల కు మరింత సమర్థవంత మైన బోధన అందించ గలుగుతారని తెలిపా రు. ఈ శిక్షణా కార్యక్ర మంలో రాష్ట్ర పరిశీలకు లుగా సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ పవన్ రామ్, డైట్ లెక్చరర్ కె.కష్ణ సాయి పాల్గొన్నారు. అదేవిధంగా కమ్యూనిటీ మొబిలై జేషన్ ఆఫీసర్ బివివి.సుబ్రహ్మణ్యం, కోఆర్డినేటర్ రమేష్, ఎంఎకె.భీమారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయకుమారి స్టేట్ రిసోర్స్ పర్సన్స్‌లు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్న డిఇఒ, ఐసిడిఎస్ పీడీ

క్షయ వ్యాధిపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలం అంగర పిహెచ్‌సి పరిధిలోని కపిలేశ్వరపురంలో పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రత్నకుమారి ఆధ్వర్యంలో మంగళవారం క్షయ వ్యాధిపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టిబి ఫ్రీ ఇండియాపై ప్రతిజ్ఞ చేయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రత్నకుమారి మాట్లాడుతూ టిబి వ్యాధి లక్షణాలు, అలసట, తలనొప్పి, బరువు తగ్గడం, జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం,ఐ కళ్లిపడటం, ఆకలి మందగించడం, తదితర వాటిని వెంటనే ఆదిలోనే గుర్తించి తగు పరీక్షలు, అవసరమైన వారికి ఎక్స్‌రే పరీక్ష చేయించుకుని వ్యాధి నిర్ధారణ అయితే ఉచితంగా చికిత్స అందిస్తారన్నారు. తద్వారా వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చు అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 2 నుంచి 30వ తేదీ వరకు ప్రతి గ్రామంలో టిబి ముక్త భారత అభియాన్‌పై అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జె మల్లికార్జునుడు, హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, ఎస్‌టి ఎస్.రమణ, ఎంఎల్‌హెచ్‌పిలు దివ్య, మనుషా, శ్రీ ఆరోగ్య కార్యకర్తలు శిరోమణి, ఝాన్సీ, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

మృతుల కుటుంబానికి రూ.4లక్షల సాయం

ప్రజాశక్తి -ఐ.పోలవరం

కె.గంగవరం మండలం శేరుల్లంక గ్రామ సమీపంలో ఇటీవల గోదావరి నదిలో స్నానానికి దిగి 8 మంది పిల్లలు మృతి చెందారు. ఈ ఘటనలో జి.మూలపొలం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న యర్రగరువు గ్రామానికి చెందిన ఒకే కుటుంబంలో ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందారు. వారి తండ్రి వడ్డి భైరవస్వామికు ప్రభుత్వ ప్రకటించిన ఒక్కొక్కరికీ రూ.2లక్షల పరిహారాన్ని స్థానిక ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు రూ.4 లక్షలు విలువగల చెక్కును మంగళవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఇటువంటి సంఘటన జరగడం దురదృష్టకరం వారికి మనో ధైర్యం కలిగించారు. కార్యక్రమంలో నాగిడి నాగేశ్వరరావు, కాకర్లపూడి రాజేష్, మందపాటి భైరవ స్వామి,కాగిత బాలయోగి, మెల్లం సింహాచలం, సత్యనారాయణ, గంగుల శేషారావు, ఉంగ్రు గంగాధరం పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న ఎంఎల్ఎ సుబ్బరాజు

ప్లాస్టిక్ వినియోగాన్ని అరికడదాం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్న ప్లాస్టిక్ వినియోగాన్ని అరికడ్డటానికి యువత ముందుకు రావాలని రిటైర్డు ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎన్.అబ్బులు సూచించారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జిల్లా కార్యాలయాల ప్రాంగణంలో ని ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియం హాలు నందు మంగళవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (కాకినాడ), పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్కిల్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు వ్యాచరచన, డ్రాయింగ్ తదితర పోటీ పరీక్షలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం భవిష్యత్ తరాలకు పెను ప్రమాద కరంగా మారనుందని, ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కన్నిడి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం అందరి భాధ్యత అన్నారు. అనంతరం ప్లాస్టిక్ నియంత్రణ పోస్టర్స్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, సంస్థ సభ్యులతో పాటు న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన ప్రసాద్ పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో పర్యావరణ పోస్టర్ ఆవిష్కరణ

ప్రధాన కాలువ రేవు పరిశుభ్రతకు చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్ల ప్రధాన కాలువ రేవు పరిశుభ్రతకు ఎంపిటిసి సభ్యుడు జాంపోలు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జాంపోలు మాణిక్యం(అబ్బు), వెలిశెట్టి రాంబాబు, ఆకుల నాగన్న సహాయ సహకారాలతో మంగళవారం చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ సుమారు ఏడాదిన్నర క్రితం ప్రధాన కాలువలో భారీ మర్రి వృక్షం పడిపోయిందన్నారు. అప్పటినుండి ఇరిగేషన్ శాఖ ఇంతవరకు పట్టించుకోకపోవడంతో కాలువ నీరుతో పాటు వచ్చే చెత్త, ఇతర వ్యర్థాలతో నిండిపోయి అవి కుళ్లిపోయి, ఆ ప్రదేశం అంతా దుర్వాసన వెదజల్లుతుందన్నారు. అయితే ఇక్కడ ఒక హ్యాండ్ పైపు ఉందని, దాని ద్వారా వచ్చే తాగునీరు పరిశుభ్రంగా ఉంటుందని, చుట్టుపక్కల గ్రామస్తులు తీసుకుని వెళ్లి తాగుతూ ఉంటారు. అలాగే ఇక్కడ అభయాంజనేయ స్వామి గుడి ఉందని, నిత్యం యాత్రికులు వచ్చి దర్శించుకుంటారని అన్నారు. ప్రస్తుతం ఆ ప్రదేశానికి వెళ్లడానికే స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. దీనిపై ఇరిగేషన్ శాఖ అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన ప్రయోజనం లేకపోయిందన్నారు. ఈ ప్రదేశం శుభ్రం చేయడానికి ఎవరు రాకపోవడంతో నేను, నా సోదరులు, స్నేహితులు కలసి రూ.10 వేలు వెచ్చించి జెసిబి సాయంతో పని పూర్తి చేస్తున్నట్లు ఎంపిటిసి సభ్యుడు నాగేశ్వరరావు తెలిపారు. ఈకార్యక్రమంతో సామాజిక సేవకు శ్రీకారం చుట్టిన జాంపోలు బ్రదర్స్ కి, వారి స్నేహితులకు స్థానికులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ప్రజాశక్తి - ఆలమూరు

బాలలు ఉత్తమ విద్య నభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మహిళా అభివద్ధి శిశు సంక్షేమ శాఖ (యూనిసెఫ్) ప్రతినిధి కుమారి మేరీ జోన్స్, జిల్లా మహిళ శిశు సంక్షేమ సాధికారత అధికారి బి.శాంతకుమారి అన్నారు. జొన్నాడ అంగన్‌వాడీ కేంద్రంలో కౌమార బాలికల నాయకత్వం, సాధికారత అంశాలపై ప్రత్యేక కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కిశోర బాలికలకు ప్రత్యేక అవగాహన శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ సదస్సును ఆకస్మికంగా సందర్శించిన వారు మాట్లాడుతూ కిశోర వికాసంలో భాగంగా బాలికలకు విద్య హక్కు చట్టంపై శిక్షణ ఎంతో అవసరమన్నారు. అలాగే కిశోర బాలికలకు పోక్సో చట్టంపై తప్పకుండా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ చట్టం ప్రకారం 18 ఏళ్ల లోపు బాలల మనుగడ, వారి సంరక్షణ, భాగస్వామ్యం, అభివృద్ధిని, సార్వత్రిక హక్కులను ఆకాంక్షిస్తూ వారు వివరించారు. అలాగే బాలలపై దుర్భాషలు, అఘాయిత్యాలు, నిర్లక్ష్యాలను నిరోధించడానికి చర్యలు ఉంటాయన్నారు. అలాగే సరైన ఆశ్రయం లేని వారికి, పేదలకు, అనారోగ్య పరిస్థితుల్లో ఉన్నవారికి అండగా చట్టం పనిచేస్తుందన్నారు. బాలల హక్కులలో భాగంగా వారికి పూర్తి ప్రయోజనాలు చేకూరేందుకు చట్టం చేయబడిందన్నారు. అలాగే బాలల హక్కుల సంరక్షణకు చట్టబద్ధత కల్పించడం, ఉల్లంఘించే వారిపై అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవడం వంటివి ఈ చట్ట కర్తవ్యంలో భాగమన్నారు. ఇందులో భాగంగా పుట్టిన ప్రతి ఒక్కరికి గుర్తింపు అవసరమన్నారు. అందుకు శిశువు దగ్గర నుంచి ఐదేళ్ల లోపు బాలల వరకు ప్రతి ఒక్కరికి ఆధార్ ఎన్రోల్మెంట్ తప్పకుండా చేసుకోవాలని సూచించారు. అనంతరం కిశోర బాలికలను వివిధ కోణాల్లో ప్రశ్నించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ ఎ.గజలక్ష్మి, డిసిపిఒ ఉమాలక్ష్మి, సూపర్‌వైజర్లు నాగలక్ష్మి, వరలక్ష్మి, జిఎంఎస్కేలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, విఎఎలు, ఎఎన్‌ఎంలు, అంగన్‌వాడీలు, ఆశాలు, పలువురు కిశోర బాలికలు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న యూనిసెఫ్ ప్రతినిధి మేరీ జోన్స్

కిశోర బాలికలు హక్కులు తెలుసుకోవాలి

రావులపాలెం: కిషోరి బాలికలకు హక్కులపై అవగాహన ఉండాలని, భవిష్యత్ ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని యునిసెఫ్ ప్రతినిధి కుమారి మేరీజోన్స్ తెలిపారు. మంగళవారం స్థానిక మండలపరిషత్ సమావేశపు మందిరంలో కొత్తపేట సిడిపిఒ ఎ.గజలక్ష్మి అధ్యక్షతన సూపర్ వైజర్ల ఆధ్వర్యంలో జరిగిన కిషోరి బాలికల సాధికారత శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా యునిసెఫ్ ప్రతినిధి కుమారి మేరీ జోన్స్, మహిళా శిశు సంక్షేమ అధికారి బి శాంత హాజరయ్యారు. ఈసందర్భంగా యునిసెఫ్ ప్రతినిధి మాట్లాడుతూ కిషోరి వికాసం-వేసవి శిక్షణా కార్యక్రమాలు కిషోరి బాలికలకు దోహదంచేస్తాయన్నారు. అనంతరం పీడీ బి.శాంత మాట్లాడుతూ జిల్లాలో '388 వికాసం సమ్మర్ యాక్షన్ ప్లాన్' కింద కిశోరి బాలికల సాధికారతను లక్ష్యంగా చేసుకుని ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. 10వ గ్రామ స్థాయి శిక్షణ కమిటీ సభ్యులు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎంలు, జిఎంఎస్‌కెలు, విఒఎలు శిక్షణను నిర్వహించారు. అలాగే రావులపాలెం, జొన్నాడలో జరుగుతున్న కిశోర వికాసం శిక్షణా తరగతులను వారు పరిశీలించారు. బాలికలతో సంభాషణ అభిప్రాయాలు చర్చతో స్పందన కలిగించారు. ఈ కార్యక్రమంలో డిసిపిఒ ఉమలక్ష్మి, సూపర్ వైజర్లు హిమశ్రీ, నాగసత్యవేణి, ఫాతిమా బేగం, ఎఎన్ఎంలు, జిఎంఎస్‌కెలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, అధిక సంఖ్యలో కిశోర బాలికలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

చిన్నారులకు నాణ్యతతో కూడిన రుచికరమైన ఆహార పదార్థాలను అందించే విధంగా మధ్యాహ్న బోజన పథక సహాయకులు కషి చేయాలని మధ్యాహ్న బోజన పథకం ఎడి ఎన్.సురేష్ సూచించారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల విద్యా శాఖ అధికారులు గౌరీ శంకర్, ఉదయ భాస్కర్ ల ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉన్న 80 పాఠశాలల కుక్ కమ్ హెల్పర్స్ కు మంగళవారం బోజన తయారీ పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎడి సురేష్ మాట్లాడారు. అనంతరం శిక్షకులుగా వచ్చిన పీవీ గోపాల్, సాధనాల సూర్యవతిలు కుక్ కమ్ హెల్పర్స్‌కు వంట తయారీ విధానంలో పాటించాల్సిన విధానాలపై శిక్షణ పద్ధతులను వివరించారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం సహాయకులు తదితరులు పాలొన్నారు. **కపిలేశ్వరపురం:** ఈ విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు సన్న బియ్యం పంపిణీ చేస్తారని కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తారని ఎంఇఒ కె.తాతారావు నిర్వాహలకు సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన కపిలేశ్వరపురం జడ్‌పి ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా విద్యార్థులకు పాఠశాలల్లో భోజనం అందిస్తున్న కుక్ కమ్ హెల్పర్ లకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడారు.. కార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్ సత్యనారాయణ, పాఠశాల హెచ్ఎం, మండల సిబ్బంది, పాఠశాలల నుంచి వచ్చిన ఎండిఎంలు పాల్గొన్నారు.

తహశీల్దార్ ప్రసాద్ ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి - రాజోలు

రాజోలు తహశీల్దార్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ఎన్ఎస్ఎస్.ప్రసాద్‌కు రాజోలు రెవిన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సత్కారించారు. శివకోటి మంగెన గంగయ్య తెలగా కళ్యాణ మండలంలో రాష్ట్ర రెవిన్యూ జెఎసి చైర్మన్ విఎస్.దివాకర్ అధ్యక్షతన జరిగిన సన్మాన సభకు రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసంద్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రతిక్షంగా సేవ చేసే అవకాశం రెవిన్యూ వ్యవస్థలోనే ఉంటుందని అన్నారు. ప్రసాద్ రాజోలు తహశీల్దార్‌గా తక్కువ కాలంలోనే ఉన్నత అధికారులు, ప్రజల మన్ననలు పొందారని అన్నారు. మరొక ముఖ్య అతిథిగా అమలాపురం ఆర్‌డిఒ మాధవీ లత మాట్లాడుతూ ప్రసాద్ విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేశారని అన్నారు. అనంతరం ప్రసాద్ దంపతులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర కమిటీ మెంబర్ గుండుబోగుల పెద్ద కాపు, రాజోలు నీటి సంఘం అధ్యక్షుడు పినిశెట్టి బుజ్జి, దిరిశాల బాలాజీ, చాగంటి స్వామి రాజోలు, శివకోటి సర్పంచ్ లు రేవు జ్యోతి, నక్కా రామారావు, ఆయా మండలాల తహశీల్దార్‌లు, రెవెన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, రేషన్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ ప్రసాద్‌ను సన్మానిస్తున్న ఎంఎల్ఎ దేవవరప్రసాద్, అధికారులు

కార్టూ'నిజం'



ఎడ్యుకేర్‌తోనే విజ్ఞానం, వికాసం

- ఎడ్యుకేర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కె.మురార్జీ

కె.మురార్జీ

ప్రజాశక్తి - మామిడికుదురు

ఎడ్యుకేర్‌తోనే విజ్ఞానం, వికాసమని గ్లోబల్ క్యాంపస్ కరస్పాండెంట్ కోటిపల్లి మురార్జీ, డైరెక్టర్ కె.సత్యవాణి తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో అత్యుత్తమ ప్రణాళి కలు తోడైతే విజయం ఎంత అద్భుతంగా ఉంటుందో తమ విద్యా ర్థులు సాధించిన ఫలితాలు నిదర్శనమని వారు తెలిపారు. క్రమ శిక్షణ ఏదైనా సాధించాలనే పట్టుదల ఉంటే ఏ కొద్దిమందినో కాదు ప్రతి విద్యార్థిని ఒక విజేతగా నిలపాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. రూ.లక్షలతో సాధ్యం కానిది లక్ష్యంతో సాధ్యమని రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ఎడ్యుకేర్ జూనియర్ కళాశాల ఐఐటి,ఎన్ఇటి అకాడమీ తాటిపాక విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. దేశ నలుమూలల నుంచి ప్రావీణ్యం పొందిన ఉపాధ్యాయులను బోధనకు ఎంపిక చేయడం ఎడ్యుకేర్ ప్రత్యేకత.

జెఇఇ మెయిన్స్‌లో జిల్లా స్థాయిలో గెస్ట్ బెస్ట్ పర్సన్ టైల్స్

ఇంటర్ తర్వాత అద్వితీయంగా 2025 జెఇఇ మెయిన్స్ లో ఉత్తమ పర్సం టైల్స్ సాధించామన్నారు. మొల్లేటి జశ్వంత్ సూర్య శ్రీనివాస్ 98, ఎస్.కేంద్ర నాగ సాయి 94.5, సిహెచ్.ప్రశాంత్ వర్మ 93, జిల్లాలో ఉత్తమ పర్సన్ టైల్స్ సాధించామన్నారు. 30 మందిలో 15 మంది ఐఐటీకి ఎంపికయ్యారు. 2024 ఎంసెట్ లో టాపర్స్‌గా ఎ.పూజ 1879, ఎన్. తన్వి శ్రీ 1856, జి.వల్లీ శ్రీ 2649, సిహెచ్.జెమిని 3206 ర్యాంకులు సాధించారు. 2023 లో 2030 నుంచి 16,502 మధ్యలో 16 మందికి, 2022 లో 1284 నుంచి 15,624 మధ్యలో 9 మంది ర్యాంకులు సాధించారు. ప్రత్యేక శ్రద్ధతో ర్యాంకులు సాధించి రాష్ట్రంలో అత్యుత్తమ కళాశాలలో కన్వీనర్ కోటాలో సీట్లు సాధించిన 'ఘనత ఎడ్యుకేర్' విద్యార్థులదే.

ఎడ్యుకేర్ విద్యాసంస్థలు

కలలో ఊహించని ఐఐటి ర్యాంకులు ఎడ్యుకేర్ సొంతం

అత్యున్నత విద్యా ప్రమాణాలతో ఏదైనా సాధించవచ్చని 2022-23లో ప్రతిష్టాత్మక ఐఐటి నిట్‌లలో జె.పుష్పిత (ఐఐటి హైదరాబాద్) ఎన్.జ్నాహ్నవి (పూణే) నిట్ తిరుచ్చిలో, ఎస్‌డి.అబ్దుల్లా, వి.హిమ వర్షినీలు సీట్లు సాధించి నిరూపించారు. 2022-23 మెడిసిన్, అగ్రి కల్చరల్ విభాగంలో వై.కావ్య శిల్ప (రాజ మహేంద్రవరం ఎంబిబిఎస్), జి.ప్రజ్ఞ శ్రీ ఆచార్య రంగ యూనివర్సిటీలో అగ్రి కల్చరల్ బిఎస్‌సి, అందాలు ప్రకాశం జిల్లా ప్రభుత్వ హార్టీ కల్చరల్ విభాగంలో, శ్రీ వర్షిని తాడేపల్లిగూడెం హార్టీ కల్చరల్ లో సీట్లు సాధించారు.

ఉత్తమ అవార్డు అందుకుంటున్న కరస్పాండెంట్ కె.మురార్జీ

ఇంటర్‌లో జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు

ఇంటర్లో ఎస్.రమ్యశ్రీ బైపిసిలో 434/440 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో తృతీయ, జిల్లాస్థాయిలో ప్రతమ స్థానంలో నిలిచారన్నారు. కె.అంజు ప్రణవి ఎంపిసిలో 463 /478 టౌన్ ప్రథమ స్థానం, ఐ.జితేంద్ర 462/470 టౌన్ ద్వితీయ స్థానంలో నిలి చార న్నారు. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో కొణిదెల పూజ 991/1000 మార్కులు సాధించి టౌన్ ప్రథమ స్థానంలో నిలిచారన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో సిబిఎస్ఇ స్కూల్

గ్రామీణ ప్రాంత పట్టణ ప్రాంత చిన్నారుల కొరకు అంతర్జాతీయ ప్రమాణాలతో 216 వ జాతీయ రహదారి గెద్దాడ సమీపంలో సిబిఎస్ఈ స్కూల్ స్థాపించామన్నారు. గ్లోబల్ క్యాంపస్ కేరళ టీచర్స్ టీం తో యోగాశాల, ఆర్ట్ స్టూడియో,సంగీతం,క్లాసికల్ డాన్స్, అవుట్ డోర్ ఆడిటోరియం, తదితర హంగులతో గ్లోబల్ క్యాంపస్ నిర్మాణం జరుగుతుంది.



ఎమ్.జశ్వంత్ 98.36 | ఐ.జితేంద్ర 94.54 | సిహెచ్.సాకేత్ వర్మ 93.00 | ఎమ్.హర్షిత 92.10 | జె.శైలజ 90.00

గొల్లవిల్లి విజ్‌డమ్‌లో విలువలతో కూడిన విద్య

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం



డి.రాంబాబు, ప్రిన్సిపల్

మండలంలోని గొల్లవిల్లిలో ఉన్న విజ్‌డమ్ ఇంగ్లీష్ మీడియం యూపి పాఠశాలలో విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నట్టు ప్రిన్సిపల్ దేవరపల్లి రాంబాబు తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పటిష్టమైన ప్రణాళికను అనుసరిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్యా బోధన చేస్తున్నామన్నారు. అందమైన విశాలమైన తరగతులలో విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తున్నామన్నారు. బాలల దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం, రాజ్యాంగ ఆమోద దినోత్సవం, పేరెంట్స్ డే, వార్షికోత్సవం తదితర కార్యక్రమాలలో విద్యార్థులను భాగస్వాములు చేసి అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పోటీ పరీక్షలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నామని అన్నారు. విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్ది విద్యార్థులలో చిన్ననాటి నుంచే పోటీ తత్వాన్ని వారిలో నింపుతున్నామన్నారు. ఆట పాటలకు విశిష్ట స్థానం ఇచ్చి విద్యార్థులకు విద్యతో పాటు మానసికోల్లాసాన్ని కల్పిస్తున్నామన్నారు. డిజిటల్ లైబ్రరీ కంప్యూటర్ ల్యాబ్ ల ద్వారా పాఠ్యాంశాలపై శిక్షణ ఇస్తున్నామన్నారు. దూర ప్రాంతాల విద్యార్థులకు ఆటో సదుపాయం కల్పించామని తెలిపారు. పాఠశాలలో పరిశుభ్రమైన హ్యాండ్ వాష్ ఏరియా, టాయిలెట్స్, ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ సదుపాయాలు కల్పించామన్నారు. నైతిక విలువలతో కూడిన విద్యా బోధన తమ పాఠశాలలో అందిస్తున్నామన్నారు. అలాగే సామాన్యులకు అందుబాటులో అతి తక్కువ ఫీజులతో ఉన్నతమైన విద్య అందించాలన్నదే తమ విజ్‌డమ్ పాఠశాల ముఖ్యోద్దేశ్యం అని ప్రిన్సిపల్ రాంబాబు తెలిపారు.

గొల్లవిల్లి విజ్‌డమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్



స్కూల్లో విద్యార్థులకు నిర్వహిస్తున్న అసెంబ్లీ

నేరాలు ఘోరాలు

రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - పిఠాపురం

మండలంలోని నవఖండ్రవాడ గ్రామంలో నకులమ్మ గుడి వీధిలోని ఒక ఇంట్లో దాచివుంచిన రేషన్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలోని చక్రవర్తుల నాగమణి ఇంట్లో రేషన్ బియ్యం దాచి వుంచినట్లు గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఇన్‌ఛార్జ్ ఎంఎస్ఒ భారతి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది దాడి చేశారు. ఒక గదిలో మూడు సంచుల్లో సుమారు వంద కిలోల బియ్యాన్ని అధికారులు గుర్తించారు. వాటిని సీజ్ చేసి సమీప రేషన్ దుకాణానికి తరలించారు. బియ్యంను దాచిపెట్టిన నాగమణిపై క్రిమినల్ కేసుతోపాటు, 6ఎ కేసు నమోదు చేసినట్లు ఎంఎస్ఒ తెలిపారు. ఇదిలావుండగా అధికారులు వచ్చేలోగా ఒక ఆటోలో రేషన్ బియ్యం తరలి పోయినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఈ దాడుల్లో విఆర్ఒ పి.రాంబాబు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కోటనందూరు

తుని - నర్సీపట్నం ప్రధాన రహదారిలోని ఉప్పరగూడెం వద్ద ట్రాక్టర్, బైకు ఢీకొన్న సంఘటనలో గేదెల రాజునాయుడు (37) అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... తుని మండలం కుమర్లలోవ గ్రామానికి బైక్‌పై గేదెల రాజునాయుడు తన కుమారులు మణికంఠ, శ్రీనివాస్‌లతో వెళ్తుండగా ట్రాక్టర్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రాజునాయుడు అక్కడికక్కడే మృతి చెందగా బైక్‌పై ఉన్న అతని ఇద్దరు కుమారులు గాయాలతో బయటపడ్డారు. మృతదేహాన్ని తుని ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లు మృతి

ప్రజాశక్తి- కొవ్వూరు

కాపవరం సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లు దుర్మరణం పాలయ్యారు. మంగళవారం తెల్లవారుజామున హైదరాబాద్ నుంచి మండపేటకు ధాన్యం లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టింది. ఇతర లారీలు తన లారీని ఢీకొడతారని భావించిన లారీ డ్రైవర్ బత్తుల శీనయ్య అప్రమత్తపై లారీ వెనుక నిలబడి అమార్గంలో వస్తున్న వాహనాలకు డైరెక్షన్ ఇస్తున్నారు. అదే సమయంలో జంగారెడ్డిగూడెం నుంచి ధాన్యంలోడుతో వస్తున్న మరో ఐసర్ వ్యాను శీనయ్యను ఢీ కొట్టి ఆగి ఉన్న లారీలు ఢీ కొట్టింది. ఈ ఘటనలో శీనయ్యతో పాటూ కాకినాడ జిల్లా కత్తిపూడికి చెందిన ఐసర్ వ్యాన్ డ్రైవర్ కొయ్య బాబూరావు(40) మృతి చెందారు. కొవ్వూరు రూరల్ ఎస్ఐ కె.శ్రీహరిరావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. రెండు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శీనయ్యకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

ఇసుక లారీ సీజ్

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని తాడిపూడి ఓపెన్ ర్యాంపు నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న లారీని మంగళవారం సీజ్ చేశామని ఇన్‌ఛార్జి తహశీల్దార్ మోహనభారతి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు. ఆర్‌డిఒ ఆదేశాల మేరకు ర్యాంపు నిర్వహిస్తున్న ఏజెన్సీకి నోటీసులు జారీ చేశామన్నారు. జూన్ 1 నుంచి 15వ తేదీ వరకు ఓపెన్ ఇసుక ర్యాంపుల్లో ఎటువంటి ఇసుక లావాదేవీలు నిర్వహించరాదన్నారు. ఎవరైనా నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓపెన్ ఇసుక ర్యాంపులుగా ఉన్న తాడిపూడి-1, వేగేశ్వరపురం-1 ర్యాంపులను ఇద్దరు విఆర్ఒలు, పంచాయతీ కార్యదర్శులు, టాస్క్ ఫోర్స్ అధికారులు పర్యవేక్షిస్తారని తెలిపారు.

అగ్నిప్రమాదంలో పశువులపాక, గడ్డివామి దగ్ధం

ప్రజాశక్తి - ఆలమూరు

అగ్నిప్రమాదంలో పశువులపాక, గడ్డివామి దగ్ధమైన ఘటన మంగళవారం మండలంలోని పెనికేరు పొలాల్లో చోటుచేసుకుంది. గోపు శ్రీనువాస్ అనే రైతుకు చెందిన పశువులపాకతో పాటుగా తన పశువుల గ్రాసంగా వేసిన భారీ గడ్డివామి ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైంది. అయితే ప్రమాద సమయంలో పాకలో ఐదు గేదెలు ఉండగా మూడు గేదెలు సురక్షితంగా ప్రమాదం నుంచి బయటపడ్డాయి. అయితే రెండు గేదెలకు మాత్రం మంటలనుంచి తప్పించుకోలేక తీవ్ర గాయాల పాలయ్యాయని రైతు ఆవేదన చెందారు. గాయపడిన గేదెలకు పెనికేరు పశు వైద్యులు భానుప్రసాద్ వైద్య సేవలు అందించారు. సుమారు రూ.లక్ష పైన ఆస్తినష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు.

ఎక్సైజ్ దాడుల్లో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని కరగపాడు, బుచ్చియ్యపాలెం గ్రామాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించి సారా తయారు చేస్తున్న, సారాను విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేశామని ఎక్సైజ్ సిఐ బి.శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. కరగపాడులో సారా తయారు చేస్తున్న బుర్రి వెంకటరమణను అరెస్టు చేసి, 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. బుచియ్యపాలెంలో సారా అమ్మకాలు జరుపుతున్న చిక్కాల రామకృష్ణను అరెస్టు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

నేటితో వెబ్ ఆప్షన్స్‌కు గడువు పూర్తి

ప్రజాశక్తి - కాకినాడ

ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్ యాజమాన్యంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో స్కూల్ అసిస్టెంట్స్‌గా పని చేస్తున్నటువంటి పాధ్యాయుల బదిలీలకు సంబంధించిన వెబ్ ఆప్షన్స్‌కు బుధవారం సాయంత్రం 5 గంటలతో గడువు ముగియనుందని కాకినాడ జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల పరిధిలోని ఆయా యాజమాన్యాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు ఎవరైనా వెబ్ ఆప్షన్స్‌ను నమోదు చేసుకోకపోతే అటువంటి వారు బుధవారం సాయంత్రం 5 గంటలలోపు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

అగ్ని మాపక నిరోధకాలను వాడే విధానాన్ని తెలియజేస్తున్న ఫైర్ సిబ్బంది

మిడ్డే మీల్స్ నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రభుత్వం పాఠశాలల్లో శ్రీడొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని మండపేట అగ్నిమాపక అధికారులు, వైద్యాధికారులు, మండల విద్యాశాఖ అధికారులు అన్నారు. మండలంలోని 49 పాఠశాలల మధ్యాహ్నం భోజన పథక నిర్వాహకులకు, సహాయకులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం మంగళవారం మండలంలోని కొత్తూరు గవర్నమెంట్ హైస్కూల్ లో నిర్వహించారు. మండపేట అగ్నిమాపక డిపార్ట్మెంట్ వారు వంట చేసే సమయంలో జరిగే అగ్ని ప్రమాదాలు, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఈ పథక నిర్వాహకులకు వివరించారు. హెల్త్ డిపార్ట్మెంట్ వారు భోజన ఆవరణను పరిశుభ్రంగా ఉంచడం, వంట చేసే సమయంలో తీసుకోవలసిన శుభ్రతలు, విద్యార్థులు పాటించాల్సిన పరిశుభ్రతల గురించి వివరిం చారు. మండల విద్యాశాఖ అధికారులు మధ్యాహ్న భోజన పథక నిర్వహణ గురించి పలు సూచనలు అందజేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే ఆహారం శుభ్రంగా, రుచిగా పౌష్టికాహారంతో కూడిన విధంగా ఉండాలని, పాఠశాలలో అందించే భోజనం మెనూ ప్రకారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు బి.అప్పాజీ, పివి.సుబ్బరాజు, అసిస్టెంట్ వై.శివరంజని, వైద్యశాఖాధికారి బి.అనంత రామకృష్ణ, ఆశా వర్కర్లు, అగ్నిమాపకశాఖ అధికారి జె.హనుమంతరావు, సిబ్బంది వి. సుబ్రహ్మణ్యం, ఎమ్. వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు నూతన వస్త్రాలు అందజేస్తున్న డాక్టర్ రామకృష్ణ

పిహెచ్‌సిల వద్ద ఘనంగా ఆశా డే

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్ల, పెదపల్ల పిహెచ్‌సిలలో వైద్యాధికారుల ఆధ్వర్యంలో 'ఆశాడే' ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైద్యాధికారులు డాక్టర్ బి.అనంత రామకష్ణ, డాక్టర్ లక్ష్మీ స్నేహ మాట్లాడుతూ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల మనోభావాలు తెలుసుకుంటూ వారికి అవసరానికి సరైన సలహాలు అందజేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. ఇందులో భాగంగా జరిగిన పనులను ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల మొదటి మంగళవారం ఆశాల డే గా మనం జరుపుకుంటు న్నామన్నారు. అలాగే ప్రజల ఆరోగ్య జాగ్రత్తలలో భాగంగా దోమల నివారణతో పాటుగా అవి వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆశాలకు యూనిఫామ్ ఒక్కొక్కరికీ రెండేసి చొప్పున వారు అందజేసి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రాజా హక్కుల, సిహెచ్ఒ ఎంఎస్ఎన్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్స్ శ్రీనివాస్, ఉమా, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

సిహెచ్‌సి అభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ దేవ వరప్రసాద్

వైద్యుల కొరత లేకుండా చర్యలు

ప్రజాశక్తి - రాజోలు

స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో వైద్యుల కొరత లేకుండా చర్యలు చేపడతామని ఎంఎల్ఎ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ దేవ వరప్రసాద్ అన్నారు. మంగళవారం రాజోలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాది కాలంగా ఖాళీగా ఉన్న గైనకాలజిస్టు పోస్టును కాంట్రాక్ట పద్ధతిలోనైనా భర్తీ చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామని అన్నారు. అలాగే జిల్లా ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడి రాజోలు సి.హెచ్.సి లో ఖాళీగా ఉన్న అన్ని వైద్య పోస్టులు భర్తీ చేసేలా కృషి చేస్తానని అన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. హెచ్‌డిఎఫ్‌సి కమిటీ సభ్యులు ప్రతీ రోజు ఆసుపత్రికి వచ్చి శానిటేషన్, ఒపి పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి పట్ల ప్రజల్లో నమ్మకం కలిగే లా వైద్యులు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివద్ధి కమిటీ సభ్యులు మటపర్తి లక్ష్మీ, పితాని శ్రీనివాస్, ఉలిశెట్టి అన్నపూర్ణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రశాంతి, కూటమి నాయకులు దిరిశాల బాలాజీ, నామన షణ్ముఖ్, అడబల విజయ్, ఉండవల్లి అంజి , పంచాయతీ కార్యదర్శి రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పశువుల దాణ పంపిణి చేస్తున్న కూటమి నాయకులు

రాయిగుంట చెరువులో పశువుల దాణా పంపిణీ

ప్రజాశక్తి - అయినవిల్లి

విలసగ్రామం లోని సచివాలయం-2 రాయిగుంట చెరువులో రైతులకు 50 శాతం సబ్సిడీ తో ప్రభుత్వం అందిస్తున్న పశువుల దాణను మంగళవారం సర్పంచ్ కుసుమ లిల్లీ మంగేష్కర్, సునీల్ తో కలిసి కూటమ నాయకులు చేతులు మీదుగా పాడిరైతులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కుప్పల రాంబాబు, అక్కిశెట్టి దుర్గారావు, పెంద్ర రమేష్, అమలకట్ల చక్రవర్తి, బి.వెర్రియ్య కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసు నమోదుకు సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

దళిత మహిళపై దాడి చేసిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అమలాపురం మండలం వన్నెచింతలపూడి బైబీమ్ నగర్‌కు చెందిన దళిత మహిళ పచ్చిమాల అనంతపై అదే గ్రామానికి చెంది జంపన వెంకటసుబ్బరాజు అమానుషంగా దాడి చేశాడన్నారు. వెంకట సుబ్బరాజు తన మర్మాంగాలను అందరికి చూపించి భయభ్రాంతులకు గురిచేసి కులంపేరుతో దూషించాడన్నారు. అగ్రకుల దురహంకారంతోనే ఇటువంటి చర్యలకు వెంకట సుబ్బరాజు పాల్పడ్డాడని, అతని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితురాలు అమలాపురం ఏరియా హస్పిటల్లో వైద్యం పొందుతోందని, ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని కారెం వెంకటేశ్వరరావు కోరారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు జి దుర్గాప్రసాద్, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసీరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పచ్చిమాల శివ తదితరులు ఉన్నారు.

జొన్నాడ సెంటర్లో జిల్లా ట్రాన్స్‌పోర్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి శ్రీనివాసరావు తనిఖీలు

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

వాహనదారులందరూ చట్ట నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ డి.శ్రీనివాసరావు అన్నారు. జొన్నాడ సెంటర్ జాతీయ రహదారి 216ఎపై మంగళవారం ఆయన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా మోటార్ సైకిల్ మొదలుకొని భారీ వాహనాల వరకు అన్నింటినిపరిశీలించి, నిబంధనలు పాటించని వాటిపై సిబ్బందికి ప్రత్యేక చర్యలకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాల్లో సాధారణ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా మంజూరైన వాహన లైసెన్సులు, డ్రైవింగ్ లైసెన్సులు, ఉండవలసిన నియమ నిబంధనల పైన సిబ్బందిని ఆరా తీసినట్లు తెలిపారు. అలాగే వారంతా నిబంధనలకు లోబడి పని చేసినట్లు సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ డిఎస్ఎస్ కౌశిక్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్.లక్ష్మీ శ్రీదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ సుశీల మృతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె. సుశీల (ఫైల్)

రామచంద్రపురం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కుంద్రపు సుశీల(90) మంగళవారం ఉదయం బ్రాడీపేటలోని ఆమె స్వగృహంలో వృద్ధాప్యంతో మృతి చెందారు. రామచంద్రపురం మున్సిపాలిటీలో అప్పటి ఎనిమిదో వార్డు ఇప్పటి 12వ వార్డు కౌన్సిలర్‌గా 1987, 92 లో రెండు పర్యాయాలు ఆమె కౌన్సిలర్ గా సేవలందించారు. ఆమెకు ఒక కుమారుడు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఆమె మృతికి పలువురు సంతాపం తెలిపారు.

పలుచోట్ల యోగాంధ్ర

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల యోగాంధ్ర కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాల్లో అధికారులు పాల్గొని యోగా ప్రాముఖ్యతను వివరించారు.

సఖినేటిపల్లి: రాష్ట్రప్రభుత్వం అద్వర్యంలో నిర్వహిస్తున్న 'యోగాంధ్ర 2025' కార్యక్రమాన్ని మంగళవారం అంతర్వేది సాగరతీరంలో ఘనంగా నిర్వహించారు. జెసి టి.నిషాంతి పర్యవేక్షణలో పలుశాఖలకు చెందిన జిల్లా ఉన్నతాధికారులు, ప్రభుత్వోగులు, రాజకియ నాయకులతో పాటు స్థానిక ప్రజలు పాల్గొనగా సుమారు 3000 మందితో అంతర్వేది సాగరతీరం కళకళలాడింది. ప్రముఖ యోగా గురువు పి.రామచంద్ర ఆధ్వర్యంలో సూర్యనమస్కారాలు, ప్రాణమాయం, ధ్యానం, యోగాసానాలను అభ్యసించారు. కార్యక్రమంలో రాజోలు ఎంఎల్ఎ దేవవరప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. **రామచంద్రపురం:** మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం యోగ ఆంధ్ర 2025 మండల పరిషత్ అభివద్ధి అధికారి కెపద్మ జ్యోతి ఆధ్వర్యంలో పోటీలలో విజేతలకు బహుమతి ప్రధాన%శీ% అందజేశారు ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి సెలెట్ రాజు తదిరులు పాల్గొన్నారు.

అంతర్వేది సాగర తీరంలో యోగాంధ్ర కార్యక్రమం

ద్రాక్షారామలో యోగాంధ్ర ఏర్పాట్లను పరిశీలన

మండలంలోని ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం వద్ద ఈనెల 9న నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగాసనాల ఈవెంట్ నిర్వహణ కు జరుగుతున్న ఏర్పాట్లను రామచంద్రపురం ఆర్‌డిఒ డి.అఖిల మంగళవారం పరిశీలించారు.

రోడ్డు అభివృద్ధి చేయాలని సర్పంచ్‌కు వినతి

ప్రజాశక్తి - మామిడికుదురు

మండలంలోని గోగన్నమఠం డైలీ మార్కెట్ నుంచి తోట మెరక రోడ్డును అభివృద్ధి చేయాలంటూ జై భీమ్ యువజన సంఘం సభ్యులు సర్పంచ్ అల్లు విజయలక్ష్మికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ రోడ్డు ను అభివృద్ధి చేసి 20 ఏళ్లు అవుతుందని అన్నారు. పెద్ద పెద్ద గోతులతో అధ్వానంగా ప్రమాదకరంగా మారిందని వినతి పత్రంలో పేర్కొన్నారు దీనిపై సర్పంచ్ సానుకూలంగా స్పందించారని యూత్ అధ్యక్షులు ఎం.మధుబాబు సభ్యులు తెలిపారు

డయేరియాపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - కరప

వైద్య ఆరోగ్య సిబ్బంది డయేరియాపై అప్రమత్తంగా వ్యవహ రించాలని డిఐఒ సుబ్బరాజు సూచిం చారు. మంగళవారం స్థానిక పిహెచ్‌సిని డిపిహెచ్ఎన్‌తో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఆశ డే సందర్భంగా ఆశ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు ప్రభావంతో ఈగలు, దోమలు తినే ఆహార పదార్థాలపై వాలకుండా తగు జాగ్రత్తలు తీసుకునేలా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. నిల్వ ఉన్న పదార్థాలను భుజించకూడదని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం జీవన జ్యోతి బీమా యోజన ప్రతి ఒక్కరూ పొంది ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ ఏంజెలినా, డాక్టర్ అప్రోజ్, ఎంఎల్‌హెచ్‌పిలు పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో నిరసన

ప్రజాశక్తి - సామర్లకోట, పెద్దాపురం

తమ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు కళ్లకు గంతలు కట్టుకుని మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్యాలయం ఎదురుగా జరిగుతున్న సమ్మె శిబిరంలో కార్మికులు రోజుకో రూపంలో నిరసన వ్యక్తం చేస్తున్నారు. దీనిలోభాగంగా కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించేంత వరకూ సమ్మె జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కొండవీటి రామరాజు, ఉపాధ్యక్షులు కృష్ణ, నాయకులు మేడిపోయిన రమణ, రత్నరాజు, రమేష్, కురుకూరి మురళీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.అలాగే పెద్దాపురం మున్సిపాలిటీ వద్ద మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 28వ రోజుకు చేరుకుంది.

అయినవిల్లిలో నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - అయినవిల్లి



దాతలకు స్వామి చిత్రపటం అందిస్తున్న అర్చకులు

అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని మంగళవారం అంబాజీపేట మండలం శివపురం గ్రామానికి చెందిన బిక్కిన రమేష్ కుటుంబ సభ్యులు దర్శించికుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వర స్వామి నిత్యాన్న దాన నిధికి రూ.10,116 విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ సత్యనారాయణ రాజు తెలిపారు. వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాములతో సత్కరించి, స్వామి వారి చిత్రపటం బహూకరించారు.

వాడపల్లిలో అన్నదాన భవన నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ శ్రీనివాస ప్రాంగణంలో నిర్మిస్తున్న వకుళ మాత అన్నదాన భవన నిర్మిస్తున్నారు. ఈ భవన నిర్మాణానికి మంగళవారం ఐ పోలవరం మండలం, కేశనకుర్రు గ్రామానికి చెందిన పిన్నమరాజు సత్యనారాయణ రాజు, కుటుంబ సభ్యులు రూ.51,111 ఆలయ డిసి నల్లం సూర్య చక్రధరావుకు అందజేశారు. ఆలయ అభివద్ధికి సహకరిస్తున్నందుకు వారికి కతజ్ఞతలను తెలియజేశారు.

ప్రజా చైతన్యంతోనే మలేరియా నిర్మూలన

ప్రజాశక్తి - అంబాజీపేట

ప్రజా చైతన్యంతోనే మలేరియాను నిర్మూలన చేయవచ్చని ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. జాతీయ మలేరియా నిర్మూలన మాసోత్సవాలులో భాగంగా వ్యాధి నియంత్రణ కార్యక్రమం ముక్కామల పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ టి.దివ్యశ్రీ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ దివ్య శ్రీ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ పరిసరాల్లో మురుగునీటి నిల్వలలో దోమలు వృద్ధి చెందకుండా గంబూజియా చేపలను వదిలితే దోమల లార్వాను తినేస్తాయన్నారు. అబేటు స్ప్రే చేయటం ద్వారా దోమలను నిర్మూలించవచ్చున్నారు. సర్వే నిర్వహించి కోవిడ్ లక్షణాలు, అలాగే మలేరియా, డెంగీ వంటి దోమలు వ్యాపించకుండా నివారణ చర్యలు, అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సిహెచ్ఒ ఎమ్.రవికుమార్, ఎంఎల్‌హెచ్‌పిలు, వైద్యసిబ్బంది ఎఎన్ఎంలు, ఎంపిహెచ్ఎ(ఎం), ఆశా వర్కర్స్‌లు, స్థానికులు పాల్గొన్నారు.

ముక్కామల పిహెచ్‌సి ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ

BEFORE THE HON'BLE
PRINCIPAL CIVIL JUDGE
(SENIOR DIVISION)
AT VISAKHAPATNAM
O.S.226/2024

Between:
Gubbala Naga Malleswara Rao ...Plaintiff
And:
Smt. Nanduri Kiranmai ...Defendant

SUMMONS

To, **The Defendant:**
Smt. Nanduri Kiranmai,
D/o.Veerabhadrasarma,
D.No.11-3-8,
Sheshayyampeta, Aryapuram,
Rajahmahendravaram,
East Godavari,
Andhra Pradesh-533104.

Please take notice that the above suit was filed by the Plaintiff against you for recovery of money with costs and for such other relief/reliefs and the same was stands posted to serve notice to you for your appearance on **20-06-2025.** As such you are get ready to appear either in person or through an Advocate on **20-06-2025** at **10.30 A.M.,** before Court at Visakhapatnam, failing which you will be set ex-parte and the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)
G. ESWARA PRASAD,
Advocate
Visakhapatnam-08.
Cell: 9849793466.

పేపరు ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ సివిలు జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు
I.A. No. 553 of 2019 in
O.S. No. 209 of 2019

Between:
చింతా బాపిరెడ్డి -పిటిషనర్
AND
1. తుమ్మపూడి మల్లేశ్వరి
2. ఒజ్జి లక్ష్మికుమారి -రెస్పాండెంట్లు

To:
1వ రెస్పాండెంటు: తుమ్మపూడి మల్లేశ్వరి,
R-1: తుమ్మపూడి మల్లేశ్వరి
R-1: తుమ్మపూడి మల్లేశ్వరి, W/o. సాంబశివరావు, D/o. రాజమండ్రి వీరాస్వామి, వయస్సు 56 సం॥లు, హిందువు, అటెండర్ in A/O ఆఫీస్, A.P.S.P.D.C.L. Ltd., చిట్టినగర్ సెక్షన్, 1-టౌన్, డో.నెం. 5-6-59/106/బి. రైతు బజార్ ఎదురుగా, రాజేష్‌రావు వీధి, ఫ్రేజర్ పేట, విజయవాడ - 520001, కృష్ణా జిల్లా, నివాసం: డో.నెం. 1-184, ఉండవల్లి, తాడేపల్లిగూడెం మండలం, గుంటూరు జిల్లా.

పై నంబరు పిటిషన్ ది. 16-06-2025వ తేదీన పై కోర్టు నందు వాయిదా అయివున్నది. పై పిటిషన్ నందు మీకు ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టున **ది. 16-06-2025వ తేదీన ఉదయం 10.30 గంటల** నుండి మీరు స్వయంగా గాని, మీ న్యాయవాదితో గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరు అయి మీ వాదనను తెలుపుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్పు చెబుదురు.

(శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)
పెద్దాపురం **M.K.మొహియుద్దీన్**
ది.02-05-2025 అడ్వకేట్, పెద్దాపురం

పేపరు ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ సివిలు జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు
O.S. No. 209 of 2019

Between:
చింతా బాపిరెడ్డి -వాది
AND
1. తుమ్మపూడి మల్లేశ్వరి
2. ఒజ్జి లక్ష్మికుమారి -ప్రతివాదులు

To:
1వ ప్రతివాది: తుమ్మపూడి మల్లేశ్వరి,
D-1: తుమ్మపూడి మల్లేశ్వరి, W/o. సాంబశివరావు, D/o. రాజమండ్రి వీరాస్వామి, వయస్సు 56 సం॥లు, హిందువు, అటెండర్ in A/O ఆఫీస్, A.P.S.P.D.C.L. Ltd., చిట్టినగర్ సెక్షన్, 1-టౌన్, డో.నెం. 5-6-59/106/బి. రైతు బజార్ ఎదురుగా, రాజేష్‌రావు వీధి, ఫ్రేజర్ పేట, విజయవాడ - 520001, కృష్ణా జిల్లా, నివాసం: డో.నెం. 1-184, ఉండవల్లి, తాడేపల్లిగూడెం మండలం, గుంటూరు జిల్లా.

పై నంబరు దావా ది. 16-06-2025వ తేదీన పై కోర్టు నందు వాయిదా అయివున్నది. పై దావా నందు మీకు ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టున **ది. 16-06-2025వ తేదీన ఉదయం 10.30 గంటల** నుండి మీరు స్వయంగా గాని, మీ న్యాయవాదితో గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరు అయి మీ వాదనను తెలుపుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్పు చెబుదురు.

(శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)
పెద్దాపురం **M.K.మొహియుద్దీన్**
ది.02-05-2025 అడ్వకేట్, పెద్దాపురం